# కర్నూలు | నంద్యాల వార్త

22 నవంబర్ , 2024 శుక్రవారం పేజీలు 4


## గిరిజనాభివృద్ధికి.. ప్రభుత్వం కృషి

**- అడవి బిడ్డల కోసం 4.40 కోట్లు మంజూరు : ఎంపీ బైరెడ్డి శబరి**

**నంద్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు రూ.4.40 కోట్ల నిధుల మంజూరు అయ్యాయని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. వారు మాట్లాడుతూ శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన సారవంతమైన వ్యవసాయ భూములు, ఇళ్లు త్యాగం చేసి సర్వం కోల్పోయి నల్లమల అభయారణ్యంలో కనీస వసతులకు దూరంగా జీవిస్తున్న గిరిజన అడవి బిడ్డలకు కనీసం రోడ్డు మార్గం ఏర్పాటు చేసి రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు ప్రసరింపచేసి చీకట్లో మగ్గుతున్న ఆ గ్రామాలకు బయటి ప్రపచంతో అనుసంధానం చేసి విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. నంద్యాల జిల్లాలో కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలో బయటి ప్రపంచానికి నివాసం ఉంటున్న బలపాలతిప్ప, జానాల చెంచుగూడెం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా రూ.50 లక్షలు, రహదారుల నిర్మాణం కోసం రూ.4.40 కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపీ నిధులతో మంజూరు అయిందన్నారు. కపిలేశ్వరం గ్రామం నుంచి సిద్దేశ్వరం, బలపాల తిప్ప, జానాలగూడెం వరకు 7.10 కిలోమీటర్ల దూరం వరకు రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.



## అన్నదాన విభాగం పర్యవేక్షకులపై.. సస్పేన్షన్ వేటు..!



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్21,ప్రబాతవార్త** శ్రీశైలం అన్నదాన ప్రసాద వితరణ విభాగంలో పర్య వేక్షకులుగా విధులు నిర్వర్తిస్తున్న సి.మధు సుదన్‌రెడ్డిని విధులను నుండి తాత్కలికంగా (సస్పేండ్) చేస్తు శ్రీశైల దేవస్థానం నూతన ఈఓ ఎన్.ఎన్.చంద్రశేఖర ఆజాద్ ఉత్వర్వులను జారిచేసారు. సాదరణ తనిఖిలలో భాగంగా బుదువారం మధ్యాహ్నం సమయములో అన్నప్రసాద వితరణ భవనంలో భక్తులకు అందజేస్తున్న అన్నప్రసాద వితరణ అనేది లోపం కోట్టిచ్చినట్టు ఉండటం,మూడు పర్యాయములు ఈఓ సందర్శించిన వేళల్లో విధుల్లో లేకపోవడం తదితర కారణాలను ఉత్తర్వుల లేఖలో పేర్కన్నారు.అన్నప్రసాద వితరణ విభాగం నందు కమీషనర్ ఆమోదించిన దిట్టం ప్రకారం భక్తులకు అందించాలి ్సన అహర పధార్దలను వడ్డించకపో వడం,ఇది భక్తుల పట్ల చులకన భావన మరియు అవినీతి సూచన చేస్తుండడంతో తోలగింపు చర్యలు తీసుకోవడం జరిగింది.పర్యవేక్షణా లోపముల దృష్ట్యా పర్యవేక్షకులు మధుసుదన్‌రెడ్డిని ఏపి దేవదాయశాఖ క్రమశిక్షణ రూల్స్ నందలి 8లోని నిబందనల ప్రకారముగా తక్షణమే విధుల నుండి తాత్కలికముగా నిలుపుదల(సస్పేండ్)చేయుచూ ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.ఈ సస్పేన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వాటర్స్‌ను వదలి వెళ్లరాదని తెలియపరచడం జరిగింది.అదే విదంగా తాఖీదు అందిన 14రోజులలో సంజాయిషీని లిఖిత పూర్వకముగా దేవస్థానం కార్యలయములో సమర్పించాలని అట్ల సమర్పించని యెడల సంజాయిషీ లేదని భావించుచూ దేవస్థానము నందు అందుబాటులో గల రికార్డుల ప్రకారము నిబందనల ననుసరించి తదుపరి క్రమశిక్షణ చర్యలు గైకోనబడునని లేఖలో పేర్కనడం జరిగింది.

# మెడికల్ షాప్ పెట్టుకో.. జేబులు నింపుకో..!



- అడ్డగోలుగా మెడికల్ దందా..
- మెడికల్ దుకాణాల్లో కానరాని ఫార్మాసిస్టులు..
- ఆర్ఎంపీలే మెడికల్ షాప్ నిర్వహకులు..
- వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండానే మందుల విక్రయం..
- ధనార్జనే ధ్యేయంగా మెడికల్ దందా..
- కన్నెత్తి చూడని ఔషధ నియంత్రణ శాఖ అధికారులు



ఔషదాలతో కాసులు వసూలు చేస్తూ మందులను మెడికల్ షాప్‌లలో అడ్డంగా విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా ఆర్ఎంపీలే మెడికల్ దుకాణాలను నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు.. ముఖ్యంగా వైద్యుల పరీక్షించి రాసే ప్రిస్కిప్షన్(చీటీలు) లేకుండానే రోగం నిర్ధారణ చేయకుండానే మందులను విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం చేస్తున్నారు..వృత్తి పట్ల అవగాహన లేకున్నా మెడికల్ దుకాణాలనుపర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారు..దీంతో మెడికల్ షాప్‌పెట్టుకో..జేబులు నింపుకో అన్న చందంగా మారింది.. అమాయక ప్రజల ఆరోగ్యంతో మెడికల్ వ్యాపారులు చెలగాటమాడుతున్నారు.. వైద్యులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని రెండు చేతులతో సంపాదిస్తు న్నారు.. చిన్న పాటి జ్వరం వచ్చి వైద్యుల దగ్గరికి వెళ్లితే పది రకాల మందులు రాసి అమాయకుల నడ్డి విరుస్తున్నారు.. వైద్యులు, మెడికల్ షాపుల యజమానుల దెబ్బకు ప్రజలు కుదేలవుతున్నారు..

**కోసిగి, నవంబరు 21, ప్రభాతవార్త :**

**కనిపించని ఫార్మాసిస్టులు:** మెడికల్ దుకాణాలల్లో ఫార్మాసిస్టులు కనిపించడం లేదు..నిబంధనలకు పాతరేసి మెడికల్ దుకాణాలను ఆర్ఎంపీలే బినామీల పేర్లతో నడుపుతునా ్నరు..కొందరు నకిలీ మందులు అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.. ఇది వైద్యులు, మెడికల్ యజమా నులు కలిసి ఆడుతున్నప్రాణాంతక ఆటా..ఈ ఆటలో అమాయకులే బలి అవుతుంటే వైద్యులు, మెడికల్ యజమానులు కోట్ల్లకు పడగలెత్తుతు న్నారు.. జిల్లా వ్యాప్తంగా ఈడ్రగ్ మాఫీయా రోజు రోజుకు విజృంభిస్తోంది.. నిబంధనల ప్రకారం ఫార్మాసిస్టులే మెడికల్ దుకాణాలను నిర్వహించాల్సి ఉండగా కొంతమందికొంత సొమ్మును ఫార్మసిస్టులకు ముట్టజెప్పి వారి పేరు మీద మెడికల్ దుకాణాలు నడుపుతు న్నట్లు తెలుస్తోంది.. డాక్టర్లకు పెద్ద మొత్తంలో నజరానాలు ఇస్తూ దీనికి తోడు గ్రామాల్లో ఉండే ఆర్ఎంపి, పిఎంపీలతో సంబందాలు ఏర్పరచు కుని నాసిరకమైన మందులను అమాయక ప్రజలకు అంటగడు తున ్నట్లు తెలుస్తోంది.. ఈ వ్యవహారం అంతటా కొనసాగుతున్నా సంబందిత అధికారుల్లో మాత్రం చలనం లేకుండా పోయింది.. ఔషధ నియంత్రణశాఖ అధికారులు సైతం మెడికల్ షాపుల అసోసియేషన్‌లతో సంబంధాలు సాగిస్తూ ఇచ్చిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

**వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండానే మందులు విక్రయాలు:** వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండానే ఎలాంటి మందులు విక్రయించరాదన్న నిబంధనలు ఉన్న మెడికల్ దుకాణాదారులు యథేచ్ఛగా మిడిమిడి జ్ఞానంతోమందులు విక్రయిస్తున్నారు.. కొన్ని దుకాణాల్లో నాసిరకం మందులను విక్రయిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.. దీంతో ఇటు అమాయకప్రజల ప్రాణాలకు, అటు ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతోంది.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ దుకాణాల్లో విక్రయించే మందులకుబిల్లులు ఇవ్వాల్సి ఉండగా బిల్లు ఇవ్వకుండా ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి కొడుతున్నట్లు సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి..డాక్టర్లప్రిస్కిప్షన్ లేకుండానే మందులను విక్రయిస్తూ ఇష్టా రాజ్యంగా..

● వివరాలు 2లో

## శ్రీశైలం శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్న.. శ్రీశైల జగద్గురు పీఠాధిపతి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్21, ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను గురువారంనాడు శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్న సిద్దరామ శివాచార్య మహాస్వామి గురువారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.వీరికి ఆలయ రాజగోపురం వద్ద అలయ సంప్రదాయం అనుసరిసు ్త శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.ఎస్. చంద్రశేఖర్ అజాద్,మరియు అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం మహాస్వామిజి ఆలయ ప్రవేశం చేసి పూజలు నిర్వహించుకున్నారు.

## మండలిలో ప్యానల్ స్పీకర్‌గా వ్యవహారించిన బీటీ నాయుడు



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం శాసన మండలి ఉప నాయకుడు బీటీ నాయుడు మండలి సమావేశాల సందర్భంగా గురువారం శాసన మండలిలో ప్యానల్ స్పీకర్‌గా వ్యవహారించడం జరిగింది. ఈసందర్భంగా తనకు అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ప్రత్యే ్యక కృతజ్ఞతలు తెలిపారు. శాసన మండలంలో గత ఐదు సంవత ్సరాలుగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనునిత్యం ప్రజా సమస్యలపై మండలిలో పోరాటం సలిపారు. విద్యావంతులైన బీటీ నాయుడు గురువారం మండలిలో ఎంతో హుందాతనంగా గౌరవప్రధంగా సభను నిర్వహించి సభ్యుల మన్ననలు పొందారు.

## సైబర్ క్రైం... బి కేర్ ఫుల్

- : ఎస్పీ బిందు మాధవ్ సూచనలు
- : వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం.
- : సైబర్ నేరంకు గురైతే గంట లోపే డయల్ 1930 కి సమాచారం అందించండి .
- : ప్రపంచంలో డిజిటల్ అరెస్టులు ఎక్కడా లేవు



**కర్నూలు, నవంబర్ 21, ప్రభాతవార్త :** సైబర్ నేరాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని.. సైబర్ నేరగాళ్ల మోసాలకు బలి కావద్దని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచిం చారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరి యంలో కర్నూలులోని జ్యూవెలరీ షాపులు, షాపింగ్ మాల్స్, లాడ్జీల యాజమాన్యాలతో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సమావేశం నిర్వహిం చారు. కర్నూలు జిల్లాలోనే ఇప్పటివరకు రూ.11 కోట్ల వరకు ప్రజలు సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోయారన్నారు. రోజూ రోజూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడి ఎక్కువగా మోసపోతున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు. డిజిటల్ అరెస్టులు ఏమీ లేవని, ఎవరైనా తప్పు చేస్తే పోలీసులు నేరుగా వచ్చి అరెస్టు చేస్తారని, అన్ లైన్ లో డిజిటల్ అరెస్టులు అనేవి ఏమీ లేవని నమ్మ వద్దన్నారు. అవి సైబర్ నేరగాళ్ళ మోసాలన్నారు. షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ, లాడ్జీల ముందు మన్నిక కలిగిన సిసి కెమెరాలు స్వచ్ఛంధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల కట్టడికి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కర్నూలు పట్టణంలో మరిన్ని సిసి కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జిల్లాకు త్వరలో 100 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయన్నారు. కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గుతుందన్నారు. పలు సమస్యల పై ఈ సమావేశంలో జిల్లా ఎస్పీకి విన్నవించారు. స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్ర మంలో సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, అబ్దుల్ గౌస్, మన్సురుద్దీన్, శివ శంకర్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, హనుమంతయ్య, జ్యూవెలరీ, షాపింగ్ మాల్స్, లాడ్జీల యాజమాన్యాల వారు పాల్గొన్నారు.

## వేగంగా పరిశ్రమలకు.. అనుమతులు

**: గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి జిల్లా కలెక్టర్**

**కర్నూలు, నవంబర్ 21, ప్రభాతవార్త:** పరిశ్రమల స్థాపన కు అనుమతుల మంజూరు లో జాప్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్,భూగర్భ జల శాఖ తదితర శాఖలకు సంబంధించి16 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే కి సంబంధించిన ఈ నెల 27 వ తేదీన స్పెషల్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్ లకు, ఎంపిడిఓ లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎమ్ ను ఆదేశించారు. 28 వ తేదీన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చే



విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఈ అంశం పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులకు స్పష్టత ఇవ్వాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎమ్ కి సూచించారు.. జై రాజ్ ఇస్పాత్ ఫ్యాక్టరీ ద్వారా బ్లాస్టింగ్ చేస్తున్న అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఈ అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజలకు నష్టం కలగకుండా తగిన ప్రికాషన్స్ తీసుకోవాలని కలెక్టర్ ప్రతి నిధులను ఆదేశించారు ఈ అంశంపై ఆర్డిఓ సంబంధిత శాఖల అధికారులు తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జిఎం శ్రీనివాసరెడ్డి , ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, కాలుష్య నియంత్రణ అధికారి , మత్స్యశాఖ అధికారి శ్యామల, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యతతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్లె పండుగ, పంచాయితీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసి ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35 సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా ప్రత్యేక చొరవతీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పంచాయితీ రాజ్ ఇంజనీర్లను అదే శించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసి విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రగతి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే నేపధ్యంలో ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలు మెచ్చుకునేలా నిర్మాణ పనులు చేపట్టాలలన్నారు. అన్ని నియోజక వర్గాల్లో కలిపి వచ్చేవారానికి 250 సిసి రోడ్ల నిరా ్మణాం పూర్తి కావాలన్నారు. జిల్లాలో 1023 సిసి రోడ్ల నిర్మాణా లకు గాను 842 గ్రౌండింగ్ కాగా



132 పూర్తిచేశామని వచ్చేవారానికి ప్రగతి కనబడాల న్నారు. సంక్రాతి లోపు సిసి రోడ్లు పూర్తికావాలన్న సంకల్పాన్ని దృష్టిలో వుంచుకొని ఆ మేరకు పనుల్లో వేగం పెంచాలన్నారు. సిమెంట్‌రోడ్లకు క్యూరింగ్ చేయడంతో పాటు రోడ్డు చివరన ఎత్తు పల్లాలు లేకుండా గ్రావెల్‌తో నింపాలన్నారు. ఇంకా ప్రారంభించని సిమెంటు రోడ్ల నిర్మాణాలు ఈవారంలో గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ అదేశించారు. పాణ్యం, బేతంచెర్ల మండలాలు గ్రౌండింగ్ కంప్లీషన్‌లో వెనకబడి ఉన్నాయన్నారు. చేపట్టిన పనులు క్షేత్రస్థాయిలో చక్కగా కనబడుతున్నాయని మరింత వేగవంతం చేసి నిర్ధేశిత గడువులోగా సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును చెక్కును అందచేసిన ఎమ్మెల్యే పార్ధసారధి



**ఆదోని,నవంబరు 21,ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు చెక్కును అందచేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గంలో ప్రజలు,వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు తదితరులు వరద బాధితులకు ఇచ్చినటువంటి చెక్కులను గురువారం విజయవాడ నందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి ఎమ్మెల్యే పార్థసారథి రూ.13లక్షల86వేల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలో విరాళాలు అందచేసినటువంటి ప్రతిఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇకముందు కూడా రాష్ట్రంలో ఏ ఆపద వచ్చినా ఆదోని నుంచి మాకు తోచిన సహాయాన్ని మేము చేయడంలో వెనుకాడబోమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దేశాయ్,చంద్రన్న,రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు విట్టా రమేష్,బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్,నాయకులు మరియాని చిన్న బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద విభాగము ఇన్‌చార్జ్ పర్యవేక్షకులుగా రవి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్21,ప్రభాతవార్త** శ్రీశైలదేవస్థానం అన్నప్రసాద విభాగం ఇన్‌చార్జ్ పర్యవేక్ష కులుగా జి.రవిని నియమిస్తు నట్లు ఈఓ ఎస్.ఎస్.చంద్రశేఖర అజాద్ వెలువరిచిన ఉత్తర్వులలో పేర్కనడం జరిగింది. సస్పేన్స్ నుకు గురియిన మధుసుదన్‌రెడ్డి స్థానంలో నియమించడం జరిగింది.అదే విధంగా డొనేషన్ కౌంర్ అండ్ క్యాకాంప్లేక్స్ ఇంచార్జ్‌గా ఎం.మల్లికార్జునను నియమిస్తు ఉత్తర్వులను జారి చేయడమైనది.

## పశువులకు మేతగా మినుము పంట

**కొత్తపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:** తెగుళ్ళతో మినుము పంట పూత కాపు రాకపోవడంతో మినుము పంటను పశువులకు మేతగా వదిలి దున్నేస్తున్నారు. ఎదురుపాడు గ్రామంలో నబిసా అనే రైతు తనకున్న రెండు ఎకరాల్లో సాగుచేసిన మినుము పంట తెగుళ్ళతో పూత కాపులేకపోవడంతో గురువారం పశువులకు మేతగా వదిలేశారు. ఇప్పటివరకు సుమారు రూ.40 వేలు సాగుకోసం ఖర్చుచేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మినుము రైతులు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



### శ్రీశైలక్షేత్రంలో నూతన ఈఓ

## ప్రక్షాళన మొదలైయిందా..?

**: విధుల్లో అలసత్వ ఉంటే వేటు తప్పదా...?**

**: సిబ్బంది అప్రమత్తం అవుతున్నట్లేనా...!**

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్21,ప్రభాతవార్త** అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపు ణ్యక్షేత్రంకు నూతన ఈఓగా ఎస్.ఎస్. చంద్రశేఖర అజాద్ బాధ్యతలను గత సోమవారంనాడు స్వీకరించారు.భబాధ్యతలను స్వీకరించిన నాల్గవరోజుకే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పర్యవేక్షకులు సి.మధుసుదన్‌రెడ్డిని తాత్కలికంగా విధుల నుండి తొలగిస్తు ఉత్తర్వులను జారిచేయడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే క్షేత్ర ఉధ్యోగుల్లో గుసగుసలు ఊపందుకున్నాయి.శ్రీశైలక్షేత్రంలో ఇక ఆట మొదలైయినట్లేనా...?అన్న సందే హాలు ఉధ్యోగుల్లో ప్రారంభమయ్యాయి. విధుల్లో అలసత్వ ఉంటే వేటు తప్పదా...? అన్న అనుమానాలు రేపుతున్నాయి. భాధ్యతలను స్వీకరించిన నాల్గోవరోజునే వేటు పడటంతో మిగత సిబ్బంది అప్రమత్తం అవుతున్నట్లేనా...?అన్న చర్చ క్షేత్రంలో కొనసా గుతుంది.2013వ సంవత్సరంలో కార్యనిర్వ హనాదికారిగా ప్రస్తుతం ఈఓ గా విధుల్లో కొనసాగుతున్న ఎస్.ఎస్.చంద్రశేఖర అజాద్ పనిచేసిన అనుభవం ఉంది. క్షేత్రపాలన పరమైన అంశాల్లో కూడ పట్టు కలిగినవారు కావడంతో ఒకింత ఉధ్యోగుల్లో అప్రమత్తత మొదలైనట్లే.ఇక ఎముంది మల్లన్న ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని చర్చానీ



యాంశంగా మారింది.ఈక్రమంలోనే క్షేత్ర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనుల వేగవంతం చేసే అవకాశాలు కూడా మొండుగా ఉన్నాయని క్షేతంలో చర్చా నీయాం శంగా మారింది.అదే విధంగా దేవస్థానంలో భక్తులకు కల్పించాల్సిన ఏర్పాట్ల విషయం కూడా క్షేత్రస్థాయిలో కూడా పనిచేయడం జరుగుతుందన్న వాదనలు ఊపందుకున్నాయి. దేవస్థానంలో అన్ని విబాగాలను ప్రక్షాళన దిశగా పనిచెస్తారని కూడా విశ్వసనీయ సమాచారం. గత అనుభవాలను రంగరించు కుంటూ క్షేత్రపాలనపై మరింత దృష్టి సారిస్తారని క్షేత్ర వాసులు చర్చించుకోవడం గమనార్హం.

## మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి

**: ఆత్మకూరు రెవెన్యూ అధికారిని నాగజ్యోతి**

**ఆత్మకూరు నవంబర్ 21 ప్రభాతవార్త** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిని నాగజ్యోతి తెలిపారు గురువారం ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటి పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ పర్యావరణం మరియు పలు ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాలలో మొక్కలు నాటే విధంగా రెవెన్యూ శాఖ అధికారులు అలవాటు చేసుకోవాలని సూచించారు రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం మంచి శుభ పరిణామం అని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు ఆర్డీవో సిసి జగదీష్ అరుణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మెడికల్ షాప్ పెట్టుకో.. జేబులు నింపుకో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వ్యవహారిస్తున్నరన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇంత తతంగం జరుగుతున్నఔషధ నియంత్రణ శాఖ అధికారులు కనీస తనిఖీలు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మెడికల్ దుకాణదారులతో అధికారులు కుమ్మకైకాసులకు కక్కుర్తి పడుతున్నారనే పుకార్లు కూడా వస్తున్నాయి..ప్రతి నెల ఔషధ నియంత్రణ శాఖ అధికారులు మెడికల్ అసోషియేషన్‌ల నుంచి సొమ్ముచేసుకుంటున్నారనే విమర ్శలు కూడా వస్తున్నాయి..ఔషధ నియంత్రణ అధికారులను ప్రభుత్వం నియమించింది ఇందుకేనా.. అనే ప్రశ్నలుఉత్పన్నమవుతున్నాయి..ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మాసిస్టులు లేకుండా కొనసాగుతున్నమెడికల్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## బాధిత కుటుంబానికి హెల్పింగ్‌హ్యాండ్స్ చేయూత

**వెల్దుర్తి,నవంబర్21,ప్రభాతవార్త**



మండలంలోని నర్సాపురం గ్రామంలో ఇటీవల నిరుపేద రైతు కూలి శ్రీరాములు గుండె పోటుతో మరణించాడు. కుటుంబ యజమాని మృతితో అతని భార్య జయలక్ష్మీ,నలుగురు కుమార్తెలు సరిత,రాణి,దీప్తి,ప్రశాంతి,వృద్ధురాలైన అత్త తిరుపాలమ్మ పోషణ కష్టతరమైంది.వారు కుటుంబ యజమాని అకాల మరణం కారణంగా తీవ్ర ఆవేదనతో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న విషయం తెలుసుకున్న వెల్దుర్తి హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ స్పందించింది.ఆ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు గురువారం నర్సాపురం గ్రామానికి చేరు కొని శ్రీరాములు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.జర్నలిస్టు సోదరులతో కలిసి మృతుడు రైతుకూలీ శ్రీరాములు భార్య జయలక్ష్మీ,తల్లి తిరుపాలమ్మకు నగదు,బియ్యం,2నెలలకు సరిపడా నిత్యావసవస్తువులను అందించారు.తమను కష్టకాలంలో ఆదుకోవడానికి ముందుకు వచ్చిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీకి,సొసైటీ సభ్యులకు,జర్నలిస్టు సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హరిసింహనాయుడు ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష,క్రికెటర్ శ్రీకాంత్,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలిగించే పనివేళల మార్పు విరమించుకోవాలి - ఏపీటీఎఫ్

**బనగానపల్లె, నవంబర్21, ప్రభాతవార్త:** పాఠశాలల పనివేళ మార్పు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే విధంగా ఉంటుందని వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు, జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామిలు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలో ఏపీటీఎఫ్ కార్యాలయంలో అవుకు మండల అధ్యక్షులు పోలియా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఉన్నత పాఠశాలలు గ్రామాల్లో ఉండడం, పాఠశాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు కాలినడకన, ఆటోలు, సైకిళ్లు, బస్సు ప్రయాణం చేయాల్సి ఉండడం అందులో విద్యార్థినిలు సాయంత్రం చీకటి పడిన తరువాత గ్రామాలకు వెళ్లడమంటే భయానక పరిస్థితుల్లో వెళ్లినట్లవుతుందని వారన్నారు. కనుక విద్యార్థులకు నష్టం మరియు ఇబ్బందులు కలిగించే పాఠశాలల్లో పనివేళ మార్పును విరమించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం విద్యార్థులను, విద్యార్థినిలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల పనివేళ మార్పును పునరాలోచించాలని వారు కోరారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. 12వ పీఆర్‌సీ కమిటిని నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి.సుబ్బరాయుడు, కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె.రమేష్, రామస్వామి, కుమార్‌బాబు, మహమ్మద్ రఫి, యల్ల సుబ్బయ్య, హరినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**-చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడిన వైనం -గోడ కూలీ,విద్యుత్ స్తంభం విరిగిన**



**గోనెగండ్ల నవంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని వ్యవసాయ కార్యాలయం అవరణంలో ఉన్న భారీ వృక్షం ప్రమాదవశాత్తు కూలీ గోడ పై పడి అది కూలిపోయింది.అలాగే కూలీలన వృక్షం విద్యుత్ వైర్ల పై పడటంతో తగలు తెగిపోగా స్తంభం సైతం నేలకొరిగింది.విద్యుత్ వైర్లలో విద్యుత్ ఉన్నప్పటికి ఏలాంటి ప్రమాదం జరగలేదు.దీంతో ఆ కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.గ్రామంలోని బీసీ కాలనీలో గత 70 ఏళ్ల క్రితం టీబీపీ అధికారులు ఇక్కడ ఉద్యోగులు ఉండేందుకు క్వాటర్స్ కట్టించారు.అయితే గత 20 ఏళ్లుగా ఆ గృహాలు శిథిలావస్థలకు చేరుకున్నాయి.వీటి గురించి అధికారులు ఎవ్వరు పట్టించుకోలేదు. అయినప్పటికి ఈ శిథిలావస్థ భవనములలోనే వ్యవసాయ కార్యాలయం,తహశీల్దార్,ఇరిగేషన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్న భవనాలనైన మర్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## క్లిష్టమైన ప్రసవాల నిర్వహణపై వైద్య సదస్సు

**నంద్యాల టెక్కె, 21 నవంబరు, ప్రభాతవార్త:** నంద్యాల ఐఎంఏ అనుబంధ విభాగం పింక్ హెల్త్ ఆధ్వర్యంలో గురువారం క్లిష్టమైన ప్రసవాల నిర్వహణపై వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని మధుమణి ఆస్పత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు 'క్లిష్టమైన ప్రసవాలు-ఎదుర్కొనే సమస్యలు-అనుసరించాల్సిన నూతన వైద్య విధానాలు అన్న అంశంపై వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా.సి.మధుసూదన్‌రావు అధ్యక్షతన లైఫ్ ఆస్పత్రి నిర్వాహకురాలు డా.లక్ష్మీ సౌజన్య నిర్వహణలో జరిగిన సదస్సును ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. సదస్సులో గర్భిణీ స్త్రీలల్లో పచ్చకామెర్లు, థైరాయిడ్, తలసీమియా తదితర సమస్యలు ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయవలసిన పరీక్షలు, అందించవలసిన వైద్యం అంశాల గురించి డా.హేమలత, డా.పుష్పలత, డా.సుష్మ, డా.గీతాంజలి, డా.మధువాణి, డా.స్రవంతిలు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డా.నాగమణి, డా.నర్మద, డా.వసుధరాణి, డా.కల్పన, డా.అరుణకుమారితోపాటు వైద్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించాలి

**- బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లెరూరల్, నవంబర్21, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించడమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రోబాల్ ఫాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. అలాగే సంక్రాంతిలోగా బనగానపల్లె నియోజకవర్గాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చుకోని పర్యావరణాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి పచ్చదనం పెంపొందించి బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత, హరిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి బీసీ ఇందిరారెడ్డి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు బనగానపల్లెలోని వివిధ వ్యాపార సంస్థలు, కళాశాలల్లో, పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ గ్లాస్‌లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో కలిగే అనర్థాల గురించి వివరించారు. విద్యార్థులు వీటి వల్ల కలిగే ప్రమాదాలను అరికట్టేందుకు సహకరించాలన్నారు. అలాగే వారు నిరక్షరాసులైన వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, బొబ్బుల రామమద్దిలేటిరెడ్డి, నెహ్రూ స్కూల్ హెచ్‌ఎం, డైరెక్టర్ కోడూరు కమల్‌తేజారెడ్డి, కోడూరు రవితేజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే మా ప్రభుత్వ అజెండా-తెదేపా

**- వెల్దుర్తిలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ..**



**వెల్దుర్తి,నవంబర్21,ప్రభాతవార్త :** అభివృద్దే మా ప్రభుత్వ అజెండా అని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని మెయిన్ బజార్ నుంచి పోలీస్‌స్టేషన్ దారిలో వేస్తున్న సిసి రోడ్డు పనులకు వారు గురువారం భూమి పూజ చేశారు.అనంతరం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా పట్టణంలోని పలువార్డులలో రోడ్డుపనులు జరుగక ప్రజల ఇబ్బందులు పడడం ఎన్నికల సమయంలో చూశామన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఎంఎన్‌ఆర్‌ఇజియస్ గ్రాంట్ కింద మంజూరైన నిధులతో సిసి రోడ్డు పనులు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కొలిమిగుండ్ల, నవంబర్21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామం వద్ద నాటుసారా తరలిస్తున్న వెంకటరాముడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ స్క్వాడ్ సీఐ లక్ష్మణదాసు, ఎస్ఐ రమేష్ బాబులు తెలిపారు. తనిఖీలు నిర్వహిస్తుండగా వెంకటరాముడు 120లీటర్ల నాటుసారా ప్యాకెట్లను బైక్ పై తరలిస్తుండగా అతన్ని అరెస్ట్‌చేసి నాటుసారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె, నవంబర్21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఆలయ అభివృద్ధి కొరకు ప్రొద్దుటూరు వాస్తవ్యులు కీ.శే.యాడికి రాజగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థ వారి కుమారుడు యాడికి సాయి తేజేశ్వరరెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు రూ.25వేలు విరాళంగా అందజేశారు. అలాగే ఆలయ నిత్యాన్నదానానికి రూ.10,116లు అందజేశారు. ఈ మేరకు దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అగ్రహారం ఆంజనేయస్వామి కార్తీక దీపోత్సవం

**హోళగుంద, నవంబర్21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని గ్రామానికి కొద్ది దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయస్వామి కార్తీక దీపోత్సవం శనివారం 23వ తేదిన ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక దీపోత్సవ కార్యక్రమం సాయంత్రం 6.30గంటల నుండి 7.30గంటల వరకు ఉంటుందని కావునా భక్తులు ఈ కార్య క్రమానికి వచ్చి అగ్రహారం ఆంజనేయస్వామి ఆశీస్సులు పొంది కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## పత్తికొండ ఎమ్మెల్యే రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి

**ఆలూరు రూరల్, నవంబర్21, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గ సమస్యల పై పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు అసెంబ్లీ దృష్టికి తీసుకురావడం పట్ల ఆలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే విరూపాక్షి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామాంజనేయులు ఆలూరులోని బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను అధికారులు వేరే ప్రాంతానికి తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని, అదే గురుకుల పాఠశాలలో హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూప్‌ల్లో విద్యార్థులు లేరనే కారణంతో ఆ గ్రూప్‌లను ఎత్తివేయాలని చూస్తున్నారని అలా జరిగితే విద్యార్థులు నష్టపోతారని యథావిధిగా రెండు గ్రూప్‌లు కొనసాగే విధంగా చూడాలని రామాంజనేయులు అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అలాగే ఆలూరులోని అత్తిబెళగల్ రోడ్డులో ఉన్న బాలికల ట్రైబల్ స్కూల్ కమ్ హాస్టల్‌ను తుగ్గలికి తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని దీని పై కూడా పత్తికొండ ఎమ్మెల్యే రామాంజనేయులు అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చి హాస్టల్‌ను తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరడం జరిగిందన్నారు. దీని పై గతంలోనే నేను కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లానని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులుకు ఆలూరు పై ఉన్న ప్రేమ ఆలూరు నియోజకవర్గంలోని కొంత మంది టీడీపీ నాయకులకు ఎందుకులేదని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మీ ద్వారా మీ నాయకుడికి తెలియజేయాలని ఆయన కోరారు. అలాగే తుంగభద్రకు బడ్జెట్‌లో రూ.58కోట్లు ప్రకటించి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదని దానికి కావాల్సింది రూ.120కోట్లని దీని పై కూడా అసెంబ్లీలో ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడాలని ఆయన కోరారు. ఆగస్టులో 19వ గేటు కొట్టుకుపోవడంతో మనకు రావాల్సిన నీరు వృథా అయిందని దేవుడి దయతో కర్ణాటకలో భారీ వర్షం కురువడంతో డ్యామ్ నిండు కుండలా మారిందని ఆయన అన్నారు. నిపుణులు కూడా మొత్తం 34గేట్లను మరమ్మతులు చేయకపోతే రాబోయే రోజుల్లో చాలా ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని నిపుణులు తెలిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కో కన్వీనర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాయలసీమ ప్రజల తరుపున కృతజ్ఞతలు

**హోళగుంద, నవంబర్21, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్, లోకాయుక్త, మానవహక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేయడం, ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ఇది మరోకసారి రుజువైందని మాలమహానాడు సంఘం నాయకులు వన్నూరప్ప అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో కూడా కూటమి ప్రభుత్వం త్వరగా నిర్మాణాలు చేపడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలాగా రప్పిస్తున్నరన్నారు. విజన్, అభివృద్ధి పై పట్టు ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని మరోసారి రుజువు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం చూపిస్తుంది ఒక వైపు అయితే అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేలు పింఛన్ ఇస్తూ అలాగే సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు పరుస్తూ త్వరితగతిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం మరిన్ని పథకాలు అమలు చేయగలిగే దమ్ము ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉందని ఆయన తెలిపారు. అలాగే యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాభివృద్ధికి చేస్తున్న పనులు చూసి రాయలసీమ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎండీయు వాహనాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి

**- సమయపాలన పాటించని ఎండీయు ఆపరేటర్లు**

**హోళగుంద, నవంబర్21, ప్రభాతవార్త:** ఎండీయు ఆపరేటర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని స్థానిక డీలర్ అంజి, తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఆలూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ పంపాపతి తహసీల్దార్ సతీష్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండీయు ఆపరేటర్లు సమయపాలన పాటించడంలేదని డీలర్ల దగ్గరకు రావడంలేదని అలాంటి వారి పై చర్యలు తీసుకోని ఎండీయు ఆపరేటర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని వారు కోరారు. కొంత మంది ఎండీయు ఆపరేటర్లు ఇంటి వద్దే వాహనాలు నిలుపుకుని నెల జీతాన్ని ఫ్రీగా తీసుకుంటున్నారని అలాంటి వారి పై చర్యలు తీసుకుని ప్రతిఒక్క ఎండీయు ఆపరేటర్ వారికి కేటాయించిన డీలర్ల వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో రూ.200కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాన్ని నీరుగారుస్తున్న ఎండీయు ఆపరేటర్ల పై చర్యలు తీసుకోవాని వారు కోరారు.

## అంతర్జాతీయ టెలివిజ్ దినోత్సవం వేడుకలు

**ఎమ్మిగనూరు నవంబరు 21 ప్రభాతవార్త**

ఎమ్మిగనూరు పట్టణం నందు అంతర్జాతీయ టెలివిజన్ డేని ఎమ్మిగనూరు టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మిగనూరు తాలూకా గౌరవ అధ్యక్షులు శివ శంకర్, అధ్యక్షుడు జగదీష్,కార్యదర్శి రఫి మాట్లాడుతూ చేతివృత్తుల ఆధారంగా టీవీ టెక్నీషియన్స్‌గా కొనసాగుతున్న వారందరికీ అసంఘటిత కార్మికులుగా గుర్తించేలా,ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికల సమయంలో మాత్రం తమ ఓట్లు అభ్యర్థిస్తారని,గెలిచినవారు తమ సంక్షేమం మరియు టీవీ అసోసియేషన్‌లను అభివృద్ధి కోసం ముందుకు రావాలి కోరారు.టీవీ టెక్నీషియన్‌ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు విడుదల చేయాలని వారు కోరారు.అలాగే తాలూకా కమీటిని ఎన్నుకొవడం జరిగింది. నూతన అధ్యక్షుడుగా టి.ఎండీ రఫీ,ఉపాధ్యక్షుడుగా రామకృష్ణ,సెక్రటరీ పి,ఖాజా,ట్రెజరర్‌గా కె.ఈరప్ప,జాయింట్ సెక్రటరీ బి.మోహన్ తదితరులను ఎన్నుకొవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జగదీష్,మాజీ ఉపాధ్యక్షుడు ఎస్.హెచ్ పీరా, ఎస్ఎమ్ బాషా,డీ.బారీ,కె.నాగేష్,తమ్మన్న,మహబూబ్,చిన్న ఖాజా,షఫి,ఎమ్.కె.ఖాజీ,ఇస్మాయిల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు : బద్దుల శ్రీధర్

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 21, ప్రభాతవార్త :**



నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నవనంది హైస్కూల్‌లో ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సెపక్‌తక్రా బాల బాలికల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ చైర్మన్ బద్దుల శ్రీధర్ గురువారం తెలిపారు. స్థానిక నవనంది హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నంద్యాల సెపక్‌తక్రా అసోసియేషన్, రాష్ట్ర సంఘం అధ్వర్యంలో శ్రీ నవనంది విద్యా సంస్థ సహకారంతో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీల నిర్వహణకు మూడు క్రీడా మైదానాలను సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు నవనంది హైస్కూల్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ పోటీలు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 22 నుంచి 26వ తేదీ వరకు కేరళలో జరిగే జాతీయ స్తాయి పోటీల్లో మన రాష్ట్రం తరుపున పాల్గొంటారన్నారు.

## ప్రాజెక్ట్ మండల పీఆర్వోలకు ట్రైనింగ్

**ఎమ్మిగనూరు,నవంబర్ 21ప్రభాతవార్త:**

ఎమ్మినూరు పట్టణంలోని స్థానిక ఉప్పర కళ్యాణ మంటపములో నిర్వహించిన ఒక్కరోజు ప్రాజెక్ట్ పిఆర్వోలకు ట్రైనింగ్‌ను ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రామానికి ముఖ్యతిథులుగా పసుపులేటి వెంకటరమణ, నవసమాజ్‌ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు నిరుగట్టూ నాగేష్, కర్నూలు జిల్లా మేనేజర్ కృష్ణ మాదవ్‌లు పాల్గోన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ కార్డ్ సభ్యత్వం ముఖ్య ఉద్దేశం ఎమిటింటే వ్యవసాయ లావాదేవీలకు ఇదీ ముఖ్య వేదిక అని రైతు తాను పండించిన పంటకు తానే ధరను నిర్ణయించుకునే గొప్ప వేదిక అని అన్నారు. రైతుకు పండించిన పంటకు ఇన్సూరెన్స్ చేయటం కూడా రాబోతుందని కనుక ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియేగం చేసుకోవాలని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి గారి ముఖ్య ఉద్యేశం అని తెలిజేశారు.సీఈవో వెంకటరమణ ,సురేఖ,బాలయేసు, నవీన్‌సింగ్, చిన్న నాగప్ప,జిల్లాలోని మండల పిఆర్వోలు తదితరులు పాల్గోన్నారు.

## జగన్ అధికార దర్పంతో చేసిన పాపలే వైసిపిపార్టి భవిషత్తుకు అందకారము

**కోవెలకుంట్ల , నవంబరు 21,ప్రభాతవార్త**



అధికార దర్పంతో భవిషత్తుపై అంచనా లేకుండా ఇష్టానుసారంగా పరిపాలన సాగింసాగించి రాష్ట్రాన్ని దయనీయమైన పరిస్థితులోకి నెట్టిన జగన్ చేసిన పాపాలే అపార్టి భవిసత్తు అందకారము కాబోతుందని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామ కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారము కోవెలకుంట్లలో విలేక్లరలతో అమన మాట్లాడుతూఅదికార దర్పంతో రాబోయే 30సంవత్సరాలు అదాకారములో మన పారి ఉంటాదంటూకల్లబొల్లి మాటు చెప్పి అమయక పార్టి కార్యకర్తలను తెలుగు దేశం పార్టి కార్యకర్తలపై ఉసిగొలిపి అదికార దర్పినియోగముతో తెలుగు దేశం కార్యకర్తల మీద మిరయు నాయకుల మీద తప్పుడు కేసులు బనాయిస్తూ పైశాచిక అనందాన్ని పొందిన మాజీ ముఖ్యమంత్రి నేడు ప్రజల సరైన రీతిలో బుద్ది చెప్పడము జరగిందన్నారు. దతీనితో దిక్కుతోచని పరిస్థితిలో తనను తాను కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తనను నమ్ముకుని పార్టికి సేవలు చేసిన మరియు అనేకమైన అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొని వారి యొక్క భవిసత్తును అందకారము చేసుకున్నటువటంఠ పార్టి కార్యకర్తలను గాలికి వదిలేసి పార్టి మనుగడను మరియు భవిషత్తును నిర్వీర్యం చేసుకున్నారని ఆరోపించారు. ఓడిన తర్వాత తను చేసిన తప్పులు గ్రమించిన మాజీ ముఖ్యమంత్రి తన ముఖం ప్రజలకు చూపించలేక మరియు అదికార పక్షం వేసే ప్రశ్నలకు జవాబు ఇవ్వలేని స్థితిలో అసెంబ్లీకి రాకుండా ప్రజాగలాన్ని అసెంబ్లీలో వినిపించే ప్రయత్నము కూడా చేయటం లేదని ఆరోపించారు. ఇంతటితో అగక తన పద్దతిని మార్చుకోని జగన్‌హోహన్‌రెడ్డి ఇప్పటికి మచ్చలేనటువంటి చంద్రదబాబునాయుడిపై అనేకమైన ఆరోపనులు అపాదిపస్తూ తనకు తాను అమాయకుడిగా చిత్రీకరించుకునే యత్నము చేస్తు ప్రజల్లో అబాష్ పాలవుతున్నారని ఆరోపించారు.ముఖ్యంగా చెప్పాలంటే తనకు అసెంబ్లీలోఓ మాట్లాడే అవకావము కల్పిస్తానంటూ ఏకంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కూడా తన ముఖ ం జనాలకు చూపించే ఇష్టములేని జగన్‌మోహన్‌రెడ్డి కుంటి సాకులతో అసెంబ్లీని వ్రఇరేకిస్తున్నాడని రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

**కర్నూలు మున్సిపల్, నవంబర్ 21, ప్రభాతవార్తః**

నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. రహదారి భద్రత కమిటీ నిర్ణయాల అమలుకు సంబంధించి గురువారం బిర్లా కాంపౌండ్, గాయత్రి ఎస్టేట్, సి క్యాంపు, నంద్యాల చెక్‌పోస్టు, వై జంక్షన్, కొండారెడ్డి బురుజు, తదితర ప్రాంతాల్లో కమిషనర్ రహదారుల భద్రత కమిటీతో పర్యటించారు. రహదారుల భద్రత కమిటీ నగరానికి సంబంధించి 21 నిర్మాణాలు తీసుకుందని వాటి అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్‌ఈ మహేశ్వర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ మన్సూర్ బాష, ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, డిఈఈ మనోహర్‌రెడ్డి, సూపర్‌వైజర్ అంజద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## యువకుని అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్తః** యువకుని అదృశ్యంపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ కేశవ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన రాములమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు (26) 2021 జూన్ మాసంలో హైదరాబాద్‌లో ఓ మిఠాయి దుకాణం నందు పనిచేసేందుకు వెళ్లాడు. వెళ్లాక మూడు రోజుల తరువాత కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అతని అచూకి లేదు. పనిచేసిన ప్రదేశాల్లో వెతికినా ఇప్పటి వరకు ఎటువంటి అచూకి లభ్యం కాకపోవడంతో గురువారం కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో రాములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**ఆదోని,నవంబరు 21,ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని మున్సిపల్ కమీషనర్ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని చందాసాహెబ్ దర్గా మెయిన్‌రోడ్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చందసాహెబ్ దర్గా వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు. అలాగే పట్టణంలోని 17వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

## ఆధార్ సర్వీస్‌కు స్పందన ఫుల్..సౌకర్యాలు నిల్..!

**మద్దికెర,నవంబరు 21,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలోని సచివాలయం-1 నందు ఆధార్ సర్వీస్ కలదు. అయితే ఆధార్ అప్‌డేట్ తదితర సర్వీసుల కొరకు స్పందన ఫుల్‌గా ఉన్నా సౌకర్యాలు మాత్రం కొరతగా ఉన్నాయని ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చిన లక్ష్మీదేవి,శిరీష,గద్దల శాంతరాజ్‌లు వాపోయారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఆఫీస్ తలుపులు తీయకముందే అనేకమంది ఆయా గ్రామాల నుండి వారి ఆధార్ కార్డులో తప్పు,ఒప్పులను సరిచేసుకునేందుకు మండల కేంద్రానికి రావడం జరుగుతుందని ఇక్కడికి వచ్చినా కరెంటు లేకపోవడంతో పనులు కావడం లేదన్నారు. ఇన్వోటర్ ఉన్నా అది పనిచేయడం లేదన్నారు. కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో అనేకమంది నిలబడి వారి పనులు చేయించుకోవాల్సి వస్తుందన్నారు. మరికొందరు ఆఫీస్ మెట్లకు కూర్చొని జపం చేస్తున్నారన్నారు. తాగడానికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదని ఇదంతా మండలాధికారులు ఎదురుగానే జరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. నిద్రమత్తులో ఊగిసలాడుతున్న మండల అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**ఆదోని,నవంబరు 21,ప్రభాతవార్త :** రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ శివరాముడు పేర్కొన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్ నందు రేషన్ డీలర్,ఎండియు వెహికల్ ఆపరేటర్ సివిల్ సప్లీస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని రేషన్ డీలర్ మరియు ఎండియు వెహికల్ ఆపరేటర్లకు ప్రభుత్వ నియమాలు పాటిస్తూ రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని,ప్రభుత్వ నిర్దేశించిన చలానాలు సకాలంలో చెల్లించాలని తహశీల్దార్ శివరాముడు ఆదేశించారు.

## పగిడ్యాలలో అనాధశవానికి అంత్యక్రియలు

**పగిడ్యాల, నవంబరు 21,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం సాయత్రం అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎల్లమ్మ కుమారుడు వడ్డె మధు (32) అనారోగ్యానికి గురై పాత పశువర్ధకశాఖ సమీపంలో గొడపై పడుకుని నిద్రలోనే మృతిచెందాడు. ఎపుడు మృతి చెందాడో ఎవ్వరికి తెలియదు మధును అత్యక్రియలు నిర్వహించడానికి ఎవ్వరు ముందుకు రాకపోవడంతో పాటు రేపు అత్యక్రియలు నిర్వహిద్దామా అని పలువురు చర్చించుకుంటున్నారు. కానీ ఎవ్వరుకూడా నడుము బిగించకపోవడంతో ఈ విషయం పలువురు జిల్లా ఆలయాల పరిరక్షణ కమిటీ మాజీ అధ్యక్షుడు బొగ్గుల శివారెడ్డి దృష్టికి తెచ్చారు. హుటాహుటీన మదు భౌతిక కాయాన్ని సందర్శించి చలించిపోయి స్పందించిన బొగ్గుల శివారెడ్డి పారిశుధ్యకార్మికుల తోపుడు బండి తెప్పించి మధు భౌతిక కాయాన్ని స్మశానవాటి కకు తరలించి జెసిబితో మధు అత్యక్రియలు నిర్వహించారు. అనాధశవానికి అంతక్రియల కార్యక్రమంలో వడ్డె నరసింహుడు, వడ్డె తిక్కన్న, వడ్డె సవారి, వడ్డె పరుశరాం, వడ్డె రామలింగం, పాటుపలువురు పాల్గొన్నారు. అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించిన బొగ్గుల శివారెడ్డిని పలువురు అభినందించారు.

## చాగలమర్రి రాఘవేంద్ర పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**నంద్యాల హాస్పటల్,నవంబర్ 21,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చాగలమర్రిలో ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న రాఘవేంద్ర పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల జిల్లా విద్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు చాగలమర్రి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని వెంటనే సీజ్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలలోనే మరో ప్రైవేట్ స్కూల్‌ను నడుపుతూ ఎటువంటి ప్రభుత్వ నిభంధనలు పాటించకుండా కనీసం స్కూల్ బోర్డు, సీసీ కెమరాలు, విద్యార్థులకు సరిపడ టాయిలెట్స్‌కూడా లేవని రేకుల షెడ్‌లో ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా నడుపుతున్న మండల విద్యాధికారి పట్టించుకోవడంలేదని, గత వారం రోజుల క్రితం ఓ ఘటన జరిగిన కనీసం విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఏమి జరగనట్టు వ్యవహారించారని, ప్రశ్నించిన వారికి ఎలాంటి సమాధానం ఇవ్వని పాఠశాల యాజమాన్యంపై స్థానిక అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందింక పోతే విద్యాశాఖ మంత్రి, పాఠశాలల ఆర్‌జేడి, విద్యాశాఖ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి రాఘవేంద్ర పాఠశాల సీజ్ చేసేంత వరకు ఆంధోళన చేపడుతామని ఆయన తెలిపారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సురేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు సంతోష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు బెంచ్ పట్ల హర్షం..

**తుగ్గలి,నవంబరు 21,ప్రభాతవార్త :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ఆమోదించడం పట్ల ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం రాగానే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్దికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలు అందిస్తున్నారని,కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుగ్గలి మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు,కృష్ణయ్య,ఎడవల్లి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

**జూపాడుబంగ్లా,నవంబర్ 21,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన విజయమ్మ అనే మహిళా అదృశ్యమైనట్లుగా ఆమె కుటుంబసభ్యులు ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత రెండు రోజులుగా మతిస్థిమితం లేని మా అక్క కనిపించడంలేదని గురువారం జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ రావడం హర్షం

**: వైసిపి ఐదేళ్ళ పరిపాలనలో మూడు రాజధానుల పేరుతో కాలయాపన**

**: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట నేరవేర్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**

**: టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది కంచర్ల గోవిందరెడ్డి**



**ఆత్మకూరు, నవంబర్21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పరిపాలనలో మూడు రాజధానుల పేరుతో రాయలసీమకు అన్యాయం చేసి ముఖ్యమంత్రి పీఠంతో ప్రజలను మభ్యపెట్టి మోసపూరితమైన వాగ్దానాలు చేయడంతో నేడు ప్రజలే వైసిపి పార్టీకి బుద్ధి చెప్పారని టిడిపి సీనియర్ నాయకులు, ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రముఖ న్యాయవాది కంచర్ల గోవిందరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచి రావడం హర్షించదగ విషయమన్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి జరగాలంటే అది టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వివరించారు. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లాలో ఓర్వకల్లులో డ్రోన్ హబ్, ఇండస్ట్రీయల్ హబ్‌గా మర్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. న్యాయ సేవలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి ఇది ఒక గుణపాఠమని వివరించారు. కర్నూలు పట్టణంలో లోక యుక్తా, ఉమెన్ రైట్స్ కార్యాలయాలను తరలిస్తున్నారని తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టారు. రాయలసీమ ప్రాంతంలో కర్నూలుకు హైకోర్టు బెంచి రాకతో ముఖ్యమంత్రి చిత్రపటాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పాలాభిషేకాలతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మోసపూరితమైన వాగ్దానాలు చేసి రాజ్యసభలో కనకమెడల రవీంద్రబాబు, రాయలసీమలో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తారనే ప్రశ్నించిన విషయానికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఎలాంటి సమాచారం లేదని చెప్పినప్పుడు ప్రజలు వైసిపి పార్టీపై నమ్మకం కోల్పోయారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం విద్యా, ఉపాధి, తదితర అంశాలపై టిడిపి ప్రభుత్వం దృష్టి సారిస్తుందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యం... గత టిడిపి ప్రభుత్వ హయంలో శ్రీశైలం నుంచి మహనంది వరకు పుణ్యక్షేత్రాల అభివృద్ధి చేస్తూ శ్రీశైలం నియోజకవర్గం పర్యటకహబ్‌గా అభివృద్ధి చేయడం నియోజకవర్గ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని టిడిపి సీనియర్ నాయకులు, ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రముఖ న్యాయవాది కంచర్ల గోవిందరెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో సీసీరోడ్లు, పలు అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘంలో పట్టణ ప్రజలకు రహదారుల విస్తీర్ణ పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్న మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబును అభినందించారు. ట్రాఫిక్ తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎంఎల్‌ఏ సహకారంతో అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారి కూడలిలో పట్టణాన్ని సుందరికరణ చేసే దిశగా టిడిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.

## బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాలు

**కర్నూలు విద్య, నవంబర్ 21, ప్రభాతవార్త:** కర్నూలు నగర కాపు, తెలగా, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24 ఆదివారం కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు బలిజ సంఘం నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు గురువారం కరపత్రం విడుదల చేశారు. స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు హెచ్‌డిసిటి కాంప్లెక్స్ నందు బలిజ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల లక్ష్మన్న, రవికుమార్‌లు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కార్తీక వనభోజనాలు సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసంవత్సరం కూడ అదేవిధంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు నగర బలిజ సంఘీయులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల పట్టణాల్లో బలిజ సంఘీయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనకాల ఉన్న విజ్ఞాన పీఠం నందు జరిగే ఈ వనభోజన కార్యక్రమానికి నగర నలుమూలల నుండి తరలిరావాలన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లకు ఘన సన్మానం



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ శ్రీనివాసులను తెలుగుదేశం పార్టీ కర్నూలు ఎస్సీ సెల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఎస్సీ సెల్ నాయకులు గిడ్డన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లా సీనియర్ దళిత నాయకులకు నామినేటెడ్ పదవులకు తగిన గుర్తింపునిచ్చి ఇద్దరిని ఎంపిక చేయడం పట్ల జిల్లా దళిత నాయకుల కృషికి దక్కిన ఫలితమని కొనియాడారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారంతో సాధ్యమయిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పోతురాజు శివ, పెంచలయ్య, కర్ణ ఈశ్వర్, అనంతయ్య, దినేష్, మాదవ రాజ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలపై పోరాటం ఉధృతం చేస్తున్న సిపిఐ

**కోడుమూరు,నవంబర్ 21, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలను ఇస్తామని హామీచ్చినా ఇంత వరకు ఆ హామిని నిలబెట్టుకోలేదు. అందుకే కోడుమూరు సిపిఐ దాని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి కోడుమూరు నియోజకవర్గంలోని సి.బెళగల్,గూడూరు మండలాల్లోని ఆయా గ్రామాలకు తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ దశల వారి పోరాటాలకు సిద్ధమైంది. ఇందులో భాగమే గురువారం కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం దగ్గర ఇళ్ల పట్టాల కోసం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి మండల సిపిఐ కార్యదర్శి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారం చేపట్టిన వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామిచ్చిందన్నారు. ప్రతి పేద వాడికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వడమే గాక 5 లక్షల రూపాయలను ఇంటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వం వరాలు కురిపించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వర్కూరు గ్రామ ప్రజలకు ఇచ్చిన ఒక సెంట్ ఇళ్ల స్థలాలను ఇతర ప్రాంతంలో ఇచ్చారని, వాటి వల్ల ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. తమకు వర్కూరు గ్రామంలోనే ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలం కావస్తున్నా ఇళ్ల స్థలాల ఉస్సేత్తడం లేదని విమర్శించారు. అంతే గాక కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల్లో ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలుపర్చకుండా ఇంకా కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ వైఖరిలో మార్పు రాక పోతే ప్రజలకిచ్చిన పథకాలపై పోరాటాలను ఉధృతం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. అనంతరం వర్కూరు గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని కోరుతూ వినతి పత్రంను గ్రామ సచివాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కూరు సిపిఐ నాయకులు మునుస్వామి,గుర్రం బండి రంగడు,లక్ష్మన్న,మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్‌తో 14 రకాల పరీక్షలు



**జూపాడుబంగ్లా,నవంబర్ 21,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిరుపేదలకు వరం లాంటిదని ఎఫ్‌డిపి నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం లోని గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆవరణలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్‌డిపి, నీటి నాణ్యత పరీక్షలు, ఓపి రిజిష్టర్‌ను పరిశీలించారు. అదే విధంగా ఎన్‌సిడి 3.0 సర్వే, ఆర్‌బిఎస్‌కె స్క్రీనింగ్‌ను తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సిఎచ్‌ఓ,ఎన్ఎం, ఆశలు ఆఫ్‌లోని వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను డయాబెటిక్, బిపీ, జ్వరాలకు మాత్రమే ప్రజలు వినియోగిస్తున్నారని, రోగులకు 14 రకాలు పరీక్షలు, 67 రకాల మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని,సిహెచ్‌ఓలు బీసమ్మ, గీతమ్మ,ఏన్ఎంలు చిన్నక్క, ఇందిరమ్మ, 104 డిఈఓ ప్రవీణ్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రామిక టెండర్లను రద్దుచేసి.. రీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**నంద్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త:**

జిల్లావారిగా జరిగే టెండర్లను రద్దుచేసి డిపోల వారిగా శ్రామిక మెకానిక్ మరియు అసిస్టెంట్ మెకానిక్ టెండర్లను రీజినల్ జిల్లా వారిగా కాకుండా డిపోల వారిగా నడపాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శి యేసురత్నం, నాగరాజులు డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల జిల్లా ఏపిఎస్ఆర్టీసి రీజినల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జిల్లా రీజినల్ వారిగా 23న జరిగే ఆర్టీసి శ్రామిక టెండర్లను రద్దుచేసి రీ నోటిఫికేషన్ వేసి డిపోల వారిగా టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా రీజినల్ వారిగా నడపడం ద్వారా చాల మంది చిన్నా చితక టెండర్‌లలో ఎక్కువ మొత్తం డిపాజిట్ డిడిలు కట్టలేకపోతున్నారని డిపోల వారిగా అయితే కొంతమంది టెండర్‌దారులు ఒకటి లేక రెండు డిపో టెండర్లకు మాత్రమే డిడిలు కట్టి పాల్గొంటారన్నారు. రీజినల్‌వారిగా అయితే డబ్బులున్న బడామనుష్యుల టెండర్‌దారులు మాత్రమే పాల్గొంటారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నంద్యాల, కర్నూలు జిల్లాలు తప్ప మిగతా అన్ని జిల్లాలు డిపోలవారిగానే శ్రామిక టెండర్లు నిర్వహిస్తున్నారని వాటి మాదిరే ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఆర్ఎంని కోరారు. ఈకార్యక్రమంలో మధుసూధన్ పాల్గొన్నారు.

## న్యాయ విద్యార్థిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- రాష్ట్ర హోమంత్రి అనిత విచారణ వేగవంతం చేయాలి**

**- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ**

**నంద్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త:** విశాఖపట్నంలో నా్యయ విద్యార్థినిపై నలుగురు కామాంధులు పైశాచికత్వానికి బలైన మరో విద్యార్థిని రాష్ట్రంలో విపరీతంగా ఆరాచకాలు, అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మండిపడ్డారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ బాలిక నుండి మహిళల దాక రోజు రోజుకు అఘయిత్యాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సాక్షాత్తు హోమంత్రి మహిళ అయి ఉండి కూడ మహిళలకు రక్షణ లేకుండా పోయింది తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్భయ, దిశ లాంటి చట్టాలను పటిష్టం చేయాల్సిన ప్రభుత్వం ఎందుకు నీరుగారుస్తుందో అర్థం కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విశాఖపట్నంలో లా విద్యార్థిపై జరిగిన అత్యాచార నిందితులను వెంటనే అరెస్టుచసి కఠినమైన శిక్ష విధించి ఉరితీయాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చాగలమర్రి, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారిపై రామయ్య డాబా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం చోటు చేసుకుంది. చిన్నబోధనం గ్రామానికి చెందిన చాకలి రాముడు, పెద్దబోధనం గ్రామానికి చెందిన అంజిలు ఇద్దరు మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన బంధువుల వివాహానికి ద్విచక్రవాహనంలో వచ్చారు. అక్కడ వివాహం చూసుకొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో చాకలి రాముడు (33) అక్కడికక్కడే మృతి చెందగా అంజీ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ అంజీని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు కర్నూలుకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరం



**నందికొట్కూరు,నవంబర్ 21,ప్రభాతవార్త:** పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో మెడికవర్ హాస్పటల్ కర్నూలు వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు పోలీసు సిబ్బందికి బీపి. షుగర్, ఈసీజి వైద్య శిబిరంలో అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులు, ఇంకా మెరుగైన పరీక్షలు అవసరమైతే వాటి వివరాలు తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఇమ్రాన్, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**నందికొట్కూరు,నవంబర్ 21,ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి యువతి, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దార్ బి.శ్రీనువాసులు తెలిపారు. గురువారం స్తానిక రెవెన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నంద్యాల వారు స్పెషెల్ సమ్మరీ రివిజన్-2025 లో భాగంగా 2024 సంవత్సరం నవంబర్ 23 మరియు 24వ తేదీలలో స్పెషల్ కాంపెయిన్ డేస్‌ను పోలింగ్ బూతుల యందు బూతుస్థాయి అధికారులు నిర్వహించేందుకు నిర్ణయించడం అయిందని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ఓటర్లకు ఆయా తేదీలలో అందుబాటులో ఉంటారని కావున ఓటు లేని వారు ఓటు నమోఉ చేసుకోవచ్చునన్నారు. ఇంతకు ముందే ఓటరుగా నమోదు అయిన వారు మార్పులు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు.

## 26 న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలు

**నందికొట్కూరు,నవంబర్ 21,ప్రభాతవార్త:** ఈ నెల 26 నుండి 27వ తేదీ వరకు స్తానిక శ్రీనవనంది హైస్కూల్ ప్రాంగణంలో 27వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సెపక్ తక్రా బాలబాలికల పోటీలను నిర్వహిస్తున్నట్లుగా నిర్వహణ కమిటీ చైర్మన్ బద్దుల శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాల సెపక్ తక్రా అసోసియేషన్ మరియు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ నవనంది విద్యా సంస్థ సహాకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లుగా రాష్ట్ర సంఘం కార్యదర్శి జి.శ్రీనువాసులు తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు శ్రీ నవనంది పాఠశాలలో భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ పోటీలను లీగ్ కం నాకౌట్ పద్దతిలో జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఎంపిక అయిన క్రీడాకారులు డిషెంబర్ 22 నుంచి 26 తేదీల్లో కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మన రాష్ట్రం తరుపున పాల్గొంటారని తెలిపారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్21,ప్రభాతవార్త**

లోక కళ్యాణం కోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా(సర్కారీసేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తా త్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతీ.అందుకే ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## విజన్ ఉన్న నాయకుడు సిఎం చంద్రబాబు..!

**- టిడిపి యువ నాయకులు హెబ్బటం వన్నూరప్ప**

**ఆలూరు,నవంబరు 21,ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అని టిడిపి యువ నాయకులు హెబ్బటం వన్నూరప్ప అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్,లోకాయుక్త,మానవహక్కుల కమీషన్ ఏర్పాటు చేయడంతో ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని మరోసారి రుజువు అయ్యిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో కూడా కూటమి ప్రభుత్వం చకచక నిర్మాణాలు చేపడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రప్పిస్తున్నారన్నారు. విజన్,అభివృద్ధిపై పట్టు ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎలా ఉంటుందో మరోసారి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు. ఒకవైపు అభివృద్ధి సంక్షేమంలో భాగంగా అవ్వ,తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.4వేలు, మహిళలకు ఏడాదికి 3సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని అమలు పరిచారని మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని ఘంటాపదంగా చెప్పగలమన్నారు.

## కర్నూలుకు హైకోర్టు బెంచ్ రావడం చాలా అభినందనీయం

**దేవనకొండ,నవంబరు 21,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం కర్నూలుకి హైకోర్టు బెంచ్ ఏర్పాటుకి ఆమోదం తెలపడం శభదాయకం అని రాష్ట్ర వాల్మీకి బోయ ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రసంగిస్తూ అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలని ప్రసంగించారన్నారు. త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్ పూర్తి చేసే లాగ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. రాళ్ల సీమలా ఉండే రాయలసీమకు నీళ్లు అందించిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. లోకాయుక్త,మానవహక్కుల కమీషన్ కర్నూలులోనే ఉంటాయని తెలిపారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

## మల్లన్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్21,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంను సందర్శించే భక్తుల సౌకర్యార్ధం దేవస్థానం తరుపున ఉచిత బస్సులను నడపడం జరుగుతుందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.ఎస్.చంద్రశేఖర్ అజాద్ ప్రకటనలో గురువారంనాడు తెలిపారు.మహాశివరాత్రి,ఉగాది,సంక్రాంతి,శ్రావణమాసం,వినాయక చవితి,దసరా,కార్తికమాసం వంటి పర్వదినముల నందు మరియు వారాంతపు రోజులలో ప్రతి శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి సోమవారం మధ్యాహ్నం 2.00 గంటల వరకు(ప్రతి అరగంట సమయమునకు ఒక పర్యాయము)గణేష్ సదన్ నుండి అన్నదాన భవనం మీదుగా క్యూకాంప్లేక్స్(డొనేషన్ కౌంటర్)వరకు భక్తులను చేరవేయుటకు ఉచిత బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశంను భక్తులు సద్వినియేగం చేసుకోవాలని కొరారు.

## శ్రీకుమారస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్21,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశష్ఠ అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు,గ్రహఫీడలు,దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి.అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని,జనులకు ఆయురారోగ్యాలు కలగాలని,వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని,జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## టూవీలర్ మెకానిజంపై విద్యార్థులకు శిక్షణ

**:- నేమకల్లు ప్రధానోపాధ్యాయులు సోమలింగప్ప**

**చిప్పగిరి,నవంబరు 21,ప్రభాతవార్త**



నేషనల్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డిసి) ద్వారా ఉన్నత పాఠశాలలో నియమితులైన ఒకేషనల్ ఉపాధ్యాయులచే విద్యార్థులకు ఒకరోజు ద్విచక్ర వాహన మెకానిజంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం ఆలూరులోని హీరో మోటార్ సైకిల్ షో రూంలో ఒకేషనల్ టీచర్ రామకృష్ణ విద్యార్థులకు టువీలర్ మెకానిజంపై శిక్షణ అందించారు. ద్విచక్ర వాహనాల స్పేర్‌పార్ట్స్,వాటికి వచ్చేటువంటి మరమత్తులను వివరించారు. స్థానిక మెకానిక్ విద్యార్థులకు గేర్,క్లచ్,ఎక్స్ లెటర్,చైన్ టైటనింగ్ అంశాలను చక్కగా వివరించారు. విద్యార్థులకు చదువుతో పాటు వృత్తి విద్య పట్ల ఆసక్తి కలిగించేలా ఎన్ఎస్డిసి కార్యక్రమాలు ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి సోమలింగప్ప తెలిపారు. ఉపాధ్యాయుల పనితీరుపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## భాజపా బలోపేతంకు సమీక్ష సమావేశం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్21,ప్రభాతవార్త**

శ్రీశైలమండలంలో భాజపా బలోపేత దిశగా గురువారంనాడు సుండిపెంట రెడ్ల కల్యాణ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.జిజెపి రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు ఆర్.ఓ యం.నాగేశ్వరరావు ఆధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే బిజెపి సభ్యత్వ నమెదు ప్రక్రియను పెంచుకునే విధంగా పార్టి ఇచ్చిన పిలుపుకు అందరు సమన్వయంతో కలసి పనిచేయుట,పార్టి బలోపేతంకు మరింత కృషి చేయడం,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాజపా మండల నాయకులు మాయాలూరి వేంకటేశ్వర్లు,చదువుల శ్రీను,సోమిశెట్టి మల్లికార్జున,చిక్కుడు వేంకటేశ్వర్లు,జెడ్డ వేంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్‌ను తనిఖీ చేసిన సబ్ యూనిట్ అధికారి

**దేవనకొండ,నవంబరు 21,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న మెడికల్ ల్యాబ్‌ను దేవనకొండ సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,ఎంపిహెచ్ఓ రంగస్వామిలు ల్యాబ్‌ను తనిఖీ చేయడం జరిగింది. జ్వరం వచ్చిన ప్రతిఒక్కరికి కచ్చితంగా పరీక్షలు చేసి రిపోర్టు ఇచ్చి వచ్చిన వ్యక్తికి మలేరియా లేదా డెంగ్యూ జ్వరం ఉన్నట్లయితే ట్రీట్మెంట్ వెంటనే ప్రారంభించాలని వారు తెలియజేశారు. అలాగే గ్రామాలలో వైద్య సిబ్బంది కూడా జ్వరం వచ్చిన ప్రతిఒక్కరికి సకాలంలో ల్యాబ్‌కు పంపాలని తెలిపారు.

## ప్రభుత్వ బిసి హాస్టల్‌పై అధికారులు స్పందించాలి

**ఆదోని,నవంబరు 21,ప్రభాతవార్త**

పట్టణంలోని బిసి హాస్టల్‌పై అధికారులు స్పందించి తనిఖీలు చేయాలని పిడిఎస్ఓ డివిజన్ సెక్రటరీ శివ అన్నారు. ఈ సందర్భంగా శివ గురువారం విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి బిసి హాస్టల్‌లో విద్యార్థులకు సమస్యలు రోజురోజుకు తలెత్తుతున్నాయన్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు మెనూ ప్రకారంగా సక్రమంగా ఆహారం లేకపోవడం వలన విద్యార్థులు చిన్న చిన్న అనారోగ్యాలకు గురవుతున్న పరిస్థితి కనబడుతుందన్నారు. కావున అధికారులే స్వయంగా హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీగా సమస్యలు తెలుసుకుంటే మరిన్ని సమస్యలు వెలుగులోకి వస్తాయని తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తగిన మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ద్వారా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆది,సునీల్,అశోక్,కేశవ,కార్తీక్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల విద్యార్థిని షెహనాజ్

**పగిడ్యాల, నవంబరు 21,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్.షెహనాజ్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ గురువారం తెలిపారు. ఎస్.షెహనాజ్ ఎస్‌జిఎఫ్ అండర్ -14 హ్యాండ్ బాల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నవంబరు 25వ తేదీ నుండి డిశంబరు 5వ తేదీవరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ఎస్.షెహనాజ్ పాల్గొంటున్నట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎస్.షెహనాజ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థినికి పిజికల్ డైరెక్టర్ రూ.1000లు అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వామినాథం, భాస్కర్, సురేష్, వెంకటనాగులు పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు




**కర్నూలు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి స్వగృహం నందు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టిడిపి నాయకులు, న్యాయవాదులు పాలాభి షేకం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తానని మాట చెప్పారని గురువారం హైకోర్టు బెంచ్ కేటాయించేందుకు అమోదం తెలిపారన్నారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి శాసన సభలో ఎన్నో అంశాలపై మాట్లాడారని రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లాతో పాటు పాణ్యం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈసందర్భంగా చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, రాష్ట్ర న్యాయవిభాగం సెక్రెటరీ నాగముని, వార్డు ఇంచార్జీ పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు వీరేంద్రకుమార్, శ్రీకాంత్, న్యాయవాదులు జగదీష్, అయ్యస్వామి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో చెస్ ఆటకు ప్రత్యేక స్థానం ఉంది



**కర్నూలు విద్య, నవంబర్ 21, ప్రభాతవార్త:** విద్యలో చెస్ ఆటకు ప్రత్యేక స్థానం ఉందని, చెస్ ఆట ఆడేవారు ఎక్కువ చురుకుదనంతో ఉండి వృద్దావ్యచాయలు కనబడవని క్లస్టర్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. విద్యావ్యవస్థలో ఉన్న ప్రతి అధ్యాపకుడికి చెస్ ఆట తెలిసి ఉండాలని ఆయన అన్నారు. గురువారం క్లస్టర్ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు చెస్‌పోటీలు ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడికి చెస్ ఆటలో ప్రత్యేక నైపుణ్యం ఉండాలని, అలా ఉన్నప్పుడే విద్యార్థులకు చెస్ మెళుకువలు నేర్పుతారన్నారు. కుల సజీవులు డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చెస్ ఆటలో నైపుణ్యం ఉన్నవారికి జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ మెన్, సిల్వర్ జూబ్లీ కళాశాల తరుపున ఐదు బోర్డులలో పోటీలో పాల్గొనగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ మెన్ అధ్యాపకులు మూడు బోర్డులు గెలిచి ప్రథమస్థానాన్ని సొంతం చేసుకునా్నరు.

# జోరుగా గుట్కా.. దందా..!

- ఓ వైపు నిషేధం మరో వైపు కల్తీ
- గుట్టుచప్పుడు కాకుండా రవాణా
- గుట్కా విక్రయాల పై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

**ఆలూరు రూరల్, నవంబర్21, ప్రభాతవార్త:**
ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా, పాన్ మసాలా పై ప్రభుత్వం నిషేధం విధించిన ఆలూరులో మాత్రం అక్రమ మార్గాల్లో రాష్ట్రాలు దాటి ఆలూరులో రవాణా సాగుతోంది. అంతేకాకుండా అధికారుల కళ్లుగప్పి అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా గుట్కా విక్రయాలు తెరలేపారు. ఓ వైపు ప్రభుత్వం గుట్కా విక్రయాల పై నిషేధం విధిస్తే మరో వైపు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా గుట్కాలను కల్తీ చేసి మరి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగమంతా ఆలూరు మండలంలో జరుగుతుంది. అయితే ఆలూరు ప్రధాన కేంద్రంగా చుట్టుపక్కల పల్లెలకు సప్లయ్ అవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి ముఖ్యంగా ట్రేడర్స్ పేరుతో బోర్డులు ఏర్పాటు చేసుకుని షాపుల్లో ఈ గుట్కా పాన్ మసాలా నిల్వలు ఏర్పాటుచేసుకుని విక్రయాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. జోరుగా గుట్కా దందా జరుగుతున్నా కాని సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గుట్కా వ్యాపారుల పై అధికారులకు అంత ప్రేమ ఎందుకని వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఆ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆలూరు కేంద్రంగా గుట్కా విక్రయాలు రాత్రికి రాత్రే పల్లెలకు సప్లయ్ అవుతుంది. గుట్కాలు తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ప్రభుత్వం నిషేధిస్తే కొంత మంది అక్రమార్కులు పక్కనే ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రం నుండి అతి తక్కువ ధరకు కల్తీ గుట్కాలు దొరుకుతుండడంతో లాభాల కోసం వ్యాపారస్థులు కల్తీ గుట్కాలు అమ్ముతుండడంతో చాలా మంది యువకులు, పురుషులు వాటిని తినడంతో నోటి క్యాన్సర్‌తో ఇబ్బందులకు గురవుతారని అది ఆరోగ్యానికి చాలా హానికరమని వైద్యులు చెబుతున్నా ఇటు గుట్కా వ్యాపారస్థులు వాటి విక్రయాలను, ఇటు యువకులు తినడం మానడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విక్రయాల పై దాడులు చేసి వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గుట్కా వ్యాపారం జోరందుకోవడంతోపాటు ఎలాంటి కంపెనీ పేరులేని కల్తీ గుట్కాలను సైతం విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బాల్య వివాహాలు చేస్తే.. కేసులు నమోదు

- బాలికల్లో ఉన్నత విద్య ప్రమాణాలు పెంపొందించండి
- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



**నంద్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త:** అతి చిన్న వయస్సులో బాలికలకు బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా హెచ్చరించారు. వికాస కార్యక్రమం కింద బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి ఉన్నతస్థాయి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సమిష్టి కృషిచేయాలని కలెక్టరు పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలో కో-అపరేటివ్ ఫంక్షన్‌హాల్‌లో కిశోరి వికాస కార్యక్రమం కింద క్షేత్రస్థాయి అధికారులు సిబ్బందికి ఇచ్చే జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ పిడి లీలావతి, డిఎల్‌పిఒ శివనాగిరెడ్డి, డివిఈఓ సునీత, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, ఎంపీడిఓలు, ఈఓఆర్డీలు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతిఒక్కరు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ సంక్షేమం, వైద్యసిబ్బంది, పంచాయితీ సచివాలయ వ్యవస్థ తదితర యంత్రాంగం ఉండి కూడ బాల్య వివాహాలు నిరోధించడంలో వెనకబడి ఉన్నామన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో రాష్ట్రంలో నంద్యాల జిల్లాను రెడ్‌మార్కు చూపించడం బాధకరమన్నారు. బాల్య వివాహాల పట్ల అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చదువు పట్ల శ్రద్ధ చూపించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈవిషయంపై పట్ల ఏవిభాగ అధికారులు ఏవరైనా సరే నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లందుకు కృషిచేయాలని కలెక్టర్ ఉద్భోదించారు. అనంతరం కిశోరబాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తక గోడ పత్రికలను కలెక్టరు అవిష్కరించారు.

## రోడ్డు నిర్మాణానికి రూ.4.40 కోట్లు మంజూరు

- గ్రామాల అభివృద్ధి ఎంపీ డా.బైరెడ్డి శబరి కృషి



**కొత్తపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:**
కొత్తపల్లి మండలంలోని బలపాలతిప్ప, జనాలగూడెం, సిద్దేశ్వరం, కపీలేశ్వరం గ్రామాల్లో రోడ్డు నిరా మ్ణం కోసం రూ.4.40 కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపీ డా.బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. కపీలేశ్వరం గ్రామం నుండి సిద్దేశ్వరం బలపాల తిప్ప జానాల గూడెం వరకు 7.10 కిలోమీటర్ల దూరం వరకు 7.30 మీటర్ల వెడల్పుతో మెటల్‌రోడ్డు వాటిపై 3.75మీటర్ల వెడల్పుతో తారురోడ్డు నిర్మాణం కోసం రోడ్డుపక్కన విద్యుత్ స్థంబాలు, విద్యుత్ దీపాలు వేసేందుకు రూ.50 లక్షలు ఎంపీ బైరెడ్డి శభరి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రధానమంత్రి జనజాతి అదివాని న్యాయి మహా అభియాన్ పథకం ద్వారా ట్రైబల్ గ్రూప్ అధ ర్యంలో తారురోడ్డుకు రూ.4.40 కోట్లు, విద్యుత్ సరఫరాకు రూ.50 లక్షలు మంజూరు చేయించినట్లు నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి వివరించారు. శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన సారవంతమైన వ్యవసాయ భూములు, ఇల్లు, త్యాగం చేసి సర్వం కోల్పోయి నల్లమల అడవి ప్రాంతంలో కనీస వసతులకు దూరంగా జీవిస్తున్న అడవి బిడ్డలకు కనీస రోడ్డుమార్గం ఏర్పాటుచేసి రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు ప్రసరింప చేసి చీకట్లో మగ్గుతున్న ఆ గ్రామాలకు బయటి ప్రపంచంతో అనుసంధానం చేసేందుకు పార్లమెంటు సభ్యురాలు శబరి శ్రమిస్తున్నారు.

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఆరువేల క్యూసెక్కుల నీరు విడుదల

**పాములపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త:**
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధానకాల్వ ద్వారా భానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు ఆరు వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అక్కడి నుండి తెలుగు గంగ కాల్వకు 5 వేల క్యూసెక్కులు, జి ఎన్‌ఎస్‌ఎస్ కాల్వకు 500 క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ ఛానల్ కాల్వకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర గురువారం తెలిపారు. ఇదిలా ఉండగా భానకచెర్ల క్రాస్‌రెగ్యులేటర్ నుంచి జిఎన్‌ఎస్‌ఎస్, ఎస్కేప్‌ఛానల్ కాల్వకు నీటి విడుదల భారీగా తగ్గించారు.

## టెక్స్‌టైల్ పార్కు రిసర్వే, గృహా నిర్మాణాలను.. పరిశీలించిన సబ్ కలెక్టర్



**ఎమ్మిగనూరు, నవంబర్ 21ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామా సమీపంలో టెక్ స్టైల్ పార్కు కోరకు ఏర్పటు చేసిన స్థలని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ పరిశీలించారు. అంసెంబ్లీలో ఎమ్మెల్యే టెక్స్‌టైల్ పార్కు విషయాని ప్రస్తవించడంతో వాటిని తహాశీల్దర్ శేషఫణిని ద్వారా గతములో పార్కుకు గల స్థలని ఎంత వరకు ఏర్పటు చేశారని పరిశీలించడం జరిగింది, అదేవిదంగా ఏనుగుబాల గ్రామాంలో గ్రామా సభ ఏర్పటును పరిశిలించి రీసర్వేలో వచ్చిన సమస్యలను వెంటనే పరిశీష్కరం చేయాలని తెలిపారు. పట్టణంలోని శివనగర్ ప్రాంతములో గురువారం సబ్ కలెక్టర్ అకస్మికంగా గృహా నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరిత్వరగతిన నిర్మాణాలు పూర్తి కావాలని మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి, హౌసింగ్ అధికారులుకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, మునిసిపల్, హౌసింగ్ అధికారులు, అమెనిటి సెక్రటరిలు తదితర ఆయాశాఖాల అధికారులు పాల్గొన్నారు.

## నీటిపన్ను జాబితాను సిద్ధం చేయండి

- తహాశీల్దార్ శివరాముడు

**ఆదోని, నవంబరు 21, ప్రభాతవార్త**
నీటి పన్ను జాబితాను సిద్ధం చేయాలని తహాశీల్దార్ శివరాముడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో నీటి పన్ను జాబితా మరియు అప్పార్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దహరివాణం, సంతెకూడ్లూరు, యడవలి, బలాదూర్, చిన్నహరివాణం, చిన్నగోనెహాల్, మదిరె, బసాపురం, ఇస్వి, ధణాపురం, నాగనాథనహళ్లి గ్రామాలకు సంబంధించి నీటి పన్ను జాబితాను సిద్ధం చేసి నీటి పన్ను రైతుల ద్వారా వసూలు చేయాలని, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్‌ని స్కూల్ స్టూడెంట్స్‌కి అమలుకు స్కూల్ హెడ్‌మాస్టర్‌లతో కలిసి అపార్ అమలుకు సహకరించాలని అధికారులకు తహాశీల్దార్ శివరాముడు ఆదేశించారు.



# కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం-న్యాయ శాఖమంత్రి ఫరూక్

: మూడు రాజదానులపేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట
: హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రిఫరూక్



**నంద్యాల, నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:**
ఆంధ్ర రాష్ట్ర తొలి రాజదాని రాయలసీమప్రాంత ముఖద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్‌ను ఏర్పాటుకు శాసన సభ శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మాణము చేసి రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపుతుండమటు చారిత్రాత్మకమని రాష్ట్ర న్యాయవాఖ .మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. గురువారము శాసన సభ సమావేశాల్లో బాగంగా ప్రభుత్వం వివిద తీర్మాణాలను ప్రవేషపెట్టడము జరిగింది. ఇందులో అత్యంత కీలకమైన కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్‌ని ఏర్పాటు చేయాలిన ప్రతిపాదిస్తూ న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ శాసన సభ శాసన మండలిలో తీర్మాణము ప్రవేషపెట్టారు. ఈ సందర్భముగా న్యాయ శాఖ మంకతి మాట్లాడుతూఏ రాయలనసీమ ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామన్న సియం చంద్రదబాబునాయుడు ఇచ్చిన ఐదు నెలల వ్యవదిలోనే హైకోర్టు బెంచ్ ని కర్నూలులో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ లో అమోదముద్ర వేసిన వెంటనే శాసన సభ శాసనమండలిలో కూడా తీర్మాణ మును ప్రవేశపెట్టి అమోదించచడము రాయలసీమను ప్రజలందరు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర హైకోర్ష్ట ద్వారా కేంద్రానికి పంపి అతి త్వరలోనే బెంచ్ ఏర్పాటుయ్యేలాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాయలసీమలోని ఉ మ్మడి కర్నూల్ కడప అనంతపురము చిత్తూరు జిల్లా నుంచి హైకోర్టులో దాఖలైన కేసులు కర్నూలులో ఏర్పాటు చేయనున్న హైకోర్టు శాశ్వత బెంచికీ కేటాయించ బడతాయని తద్వారా ఇప్పటి వరకు న్యాయ సేవలో ఉన్న కష్టాలకు శాశ్వత పరిస్కారం లబిస్తుందని మంత్రి అన్నారు. ఏపి రాష్ట్ర మొత ంత జనాబా దాదాపు 5కోట్లు ఉండగా అందులో సీమలో 1.60 కోట్ల మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్ర విస్తర్ణంలో 43శాతము విస్తీర్ణం రాయలసీమ కలిగి ఉందని రాష్ట్రం మొత్ం జనాబాలో32వాతము మంది సీమ జిలాల్లఓ జనాబా వున్నారని చెప్పారు. దేశంలో ఇప్పటికే 7రాష్ట్రాలో హైకోర్టు బెంచ్‌లు ఏర్పాటై కొనసాగుతున్నాయని చెప్పారు. ఈతరహాలోనే ఏపిలో కూడా న్యాయ పరిపానల సౌలభ్యము కోసం హైకోర్టుశాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సారద ంయములో కూటిమి ప్రసభుత్వం అత్యంత కీలకమైన ప్రజాబిష్టాన్ని నేరవేర్చందుకు నిర ్ణయం తీసుకుందని వెల్లడించారు. కేంద్రానికిహైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మాణము ఎన్నికల సమయంలో రాయల సీమ ప్రజానికానికి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయడములో బాగంగా కర్నలులో హైకోర్టు వాశ్వత బెంచ్‌ను ఏర్పాసటు చేయాలిని నిర్ణయం తీసుకోడమే కాకుండా వేగంగా బెంచ్ ఏర్పాటుకు సన్నాహాలును ప్రారంబించడము శాసన సభ, శాసనమండలిలో తీర్మానించి కేంద్రానికి పంపుతున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు.

**మూడు రాజదానుల పేరుతో మభ్యపెట్టారు**
2014-2019 టిడిపి ప్రభుత్వం హాయంలో కర్నూలో హైకోర్టుబెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికి 2019 లో అదికారములోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు రాజదానులు కర్నూలోను న్యాయరాజదాని అంటూ ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మబ్యా పెట్టారని రాష్ట్ర మైనార్టి సంక్షేమ న్యాయ శాఖ మంత్ర యన్‌యండి ఫరూక్ ధ్ధజమెత్తారు. ఐదేళ్లఓ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనము చేసిందని 30ఏళ్లు వెనకు ఇక నెట్టిందని విమర్శించారు. ఏపిలో అన్ని రాజ్యాంగ వ్యవస్తలనుబ్రష్టుసపట్టించి అరాచక పాలన సాగించిన ఘనత గత ప్రభుత్వానిదేనిన అరోపించారు. మూడు రాజదానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కరలాటగా మార్చారని విమర్శించారు,

## చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తాం



**నంద్యాల, నవంబరు 21,ప్రబాతవార్తప్రతినిది**
జిల్లాలో చేపల ఉత్పత్తికి ఉన్నత ప్రమానాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసందానము చేసి మరింత చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తామని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్కానరు. గురువారము కలెక్టరేట్లఓని పిజిఅర్‌యస్ హాలులో ప్రపంచ మత్స్యదినోత్స వకార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జేడి రాఘవరెడ్డిబేస్త కుల సంఘం సభ్యులు మత్స్యకారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈసందర్బమగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 124 చెరువులు ఐదు రిజిర్వాయర్లఓ చేఉపలు ఉత్పత్తి చేస్తున్నామనిమరింత పెంపుదల మెరుగుపరయేందుకు ఉన్నత ప్రమానాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసందానము చేసి అబివృద్దికికీసి చేస్తామన్నారు. దేశ అర్థిక అబివృద్దిచెందాలంటే మత్స్యశాఖ ప్రాముఖ్యత అదికముగా ఉందని రాష్ట్రంలో మన జిల్లా 12వ స్థానములో ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో అహారపు అలవాటులలో చికెన్, మటన్ లాంటి అనారోగ్య అహారాపు అలవాట్లఓ మార్పు తీసుకువచ్చి అరోగ్యాన్ని ప్రసాదించే చేపల వంటకాలు స్వీకరించేలా మత్స్య కార సంఘనాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతము జిలాల్లఓ 45వేల హెక్టార్లఓల 50వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందన్నారు. చేపల ప్రాసిసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు రకరకాల వంటకాలతో చేపల అమార పదార్థాలను సిద్దం చేసి మార్కెటింగ్ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాఓ 71మత్స్య శాఖ సొసైటీలు ఉన్నాయని ఇందులో తొమ్మిది ఉమెన్ కోపరేటువ్ సొసైటీలు కూడా ఉన్నాయని సభ్యులందరికి చేపల ఉత్పత్తి వంటకాలపై నైపుణ్యాన్ని ఇంకాస్త మెరుగుపరుచుకొని మెరుగైప జీవన ప్రమాణాలను పెంపొదించుకోవాలన్నారు. చేపల ఉత్పత్తి నిల్వలకు అవసరమయ్యే కోల్డ్ స్టోరేజ్‌లను నాబార్డు సహాయంతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటుమన్నారు. చేపల ఉత్పత్తికి కార్యచరణ ప్రణాలిక మాత్రమే కాకుండా ప్రతి రోజు కొంతమేర ప్రగతి సాదిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకు ంటామన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తిసహకారము ఉంటుందని కలెక్టరు తెలిపారు.

## కుక్క దాడిలో గాయపడిన చిన్నారులు



**కొలిమిగుండ్ల, నవంబర్21, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో పిచ్చికుక్క దాడిలో ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. ప్రధాన రహదారిలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ వెంకట్, గగన్‌తోపాటు మరియు చింతలాయిపల్లె రోడ్డులో ఉన్న మరొక చిన్నారిని కరిచింది. కుటుంబ సభ్యులు చిన్నారులను చికిత్స నిమిత్తం తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. పిచ్చి కుక్క వీధుల్లో సంచరిస్తుండడంతో గ్రామస్తులు భయ భ్రాంతులకు గురవుతున్నరన్నారు.

## కొండల వీరుడిని సత్కరించిన జిల్లా కలెక్టర్

- 17 ఏళ్లకే ప్రపంచలో ఎత్తైన ఎవరెస్టు శిఖరంను ఎక్కేశాడు...
- ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డులో తన పేరు నమోదు



**గోనెగండ్ల నవంబరు 21 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన కొండల వీరుడు సురేష్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా శాలువ కప్పి,ప్రశంశాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. సురేష్ ఇంటర్‌మీడియట్ చదివే సమయం 17 ఏళ్లకే ప్రపంచంలోని అతి ఎత్తేన పర్వతం ఎవరెస్టు శిఖరంను అధిరోహించాడు. అలాగే ఆఫ్రికా ఖండంలోని ఎతైనా కిల్లిమంజర,పర్వతాన్ని,యూరప్ ఖండంలోనే ఎత్తేనా ఎల్బ్రూస్ పర్వతాన్ని ఆస్ట్రేలియాలో ఎతైన కొసియాజుకు పరవ్తఅన్ని సౌత్ అమెరికాలోని ఎతైన అఖింగువ పర్వితాలంతో పాటు భారతదేశంలో దాదాపు అన్ని పర్వతాలను అధిరోహించినందుకు గాను సురేష్ పేరు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్,అలాగే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్ట్స్,ఏషియన్ బుక్ ఆప్ రికార్ట్స్ లో లిఖించారు. అందుకు గాను గురువారం జిల్లా కలెక్టర్ సురేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనకు మొదటి నుంచి సిల్వర్ జుబ్లి పూర్వపు విద్యార్థుల సంఘం, డాక్టర్ నాగేంద్రజగన్, డాక్టర్ ఏఎస్‌కన్నా ,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్ అన్ని విధాల తనకు సహాకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సురేష్ కుటుంబసభ్యులు సంభరాలు జరుపుకున్నారు.

## సారా తయారి దారులకు బెల్లం అమ్మితే కేసులు తప్పవు -సి.ఐ.



**నందికొట్కూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:**
నాటు సారా తయారీకి ప్రధాన వనరు అయిన బెల్లము కావున నాటు సారా తయారీదారులకు బెల్లము సరఫరా చేసిన అమ్మిన వ్యాపారులపై కేసులు తప్పవని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సి.ఐ. రామాంజనేయులు తెలిపారు. గురువారం కర్నూలు జిల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు స్తానిక ఎక్సైజ్ స్టేషన్‌లో బెల్లము హోల్‌సేల్ వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నందికొట్కూరు పట్టణం నీలిషికారి కాలనీ, కోళ్ళబావాపురం గ్రామాలు నాటుసారా తయారీ కేంద్రాలు గుర్తింపు ఉందని ఈ ప్రాంత వాసులకు బెల్లము సరఫరా నిలిపివేయాలని లేని పక్షంలో కేసులు పెడుతామని ఆయన తెలిపారు. ఒక వ్యక్తికి 5 కేజీలకు మించి బెల్లం అమ్మరాదని బెల్లము క్రయ విక్రయాల వివరాలు ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లో అందజేయాలని సి.ఐ.తెలిపారు. ఎస్సై జఫ్రుల్లా, హోల్‌సేల్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాలు చేయాలి

- ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్

**పత్తికొండ, నవంబరు 21, ప్రభాతవార్త :** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాలు చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి రంగస్వామి కోరారు. గురువారం ఏపి రాజధాని అమరావతిలో శాసనసభ సచివాలయంలో న్యాయశాఖ కార్యదర్శి వి సునీతని ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌తో పాటు పత్తికొండ న్యాయవాదులు కలసి పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు సహకరించాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడిన పత్తికొండ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లేకపోవడంతో న్యాయవాదులు మరియు కక్షిదారులు,ప్రజలు దాదాపు 40కి.మీ దూరంలో ఉన్న ఆదోనికి వెళ్లవలసి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం పత్తికొండ రెవెన్యూ డివిజన్ అవడంతో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేష్, టిడిపి రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర, తిమ్మయ్య చౌదరి, న్యాయవాదులు బాలభాష, సుధాకృష్ణ, రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిపై.. గళమిప్పిన ఎమ్మెల్యే..!

- హర్షించిన ప్రజలు, టీడీపీ శ్రేణులు



**కోడుమూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :**
సుధీర్ఘ కాలంగా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలను పట్టిపీడిస్తున్న శాస్వత మంచి నీటి ఎద్దడి పరిష్కారంకై ఇది వరకు కోడుమూరు నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో సమస్యను లేవదిసిన సందర్భాలు లేవనే చెప్పాలి. ఈ సమస్యపై ప్రతి ఐదేళ్లకు ఒక సారి జరిగే ఎన్నికల్లో ఇక్కడి స్థానం కోసం బరిలో దిగే అభ్యర్థులు తమను గెలిపిస్తే కోడుమూరు ప్రజలకు శాస్వత మంచి నీటి సమస్యను రూపుమాపుతామని శుష్కవాగ్దానాలు చేయడం.., ఆ తరువాత ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు వారి పదవీ కాలం గడువుదాటే రోజు వరకు కూడా ఇచ్చిన హామీనీ పరిష్కరించిన దాఖలాలు లేక పోవడమే గాక ఆ సమస్యను ఐదేళ్లల్లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీలో ప్రస్తావన చేసిన పాలకుల నోటా మాటలు రాలేదన్న విషయం కోడుమూరు ప్రజలందరికీ ఎరిగిన విషయమే అనే చెప్పాలి. ఇలాంటి పాలకుల అలసత్వం,నిర్లక్ష్య వైఖరితోనేమో కానీ ఇక్కడి ప్రజలకు మంచి నీటి సమస్య పట్టిపీడిస్తోంది. ప్రస్తుతం కోడుమూరు తెలుగు దేశం శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ఈ సమస్యపై ఎన్నికల ముందు ప్రజలకు తాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని, నామాట నమ్మి నన్ను గెలిపించాలని కోరిన విషయం విదితమే. ఆ మాటలపై ఇక్కడి ప్రజలు మరో సారి సహనం వహించారోమో గానీ గత 40 ఏళ్ల కళను కోడుమూరులో టీడీపీ జెండాను ఎగుర వేయడంతోనే గాక అత్యధిక మెజార్టీతో టీడీపీ ఎమ్మెల్యేను గెలిపించారు. అయితే ఈ మేరకు ప్రజలకిచ్చిన వాగ్దానంపై కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలల్లో సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి ప్రజల దాహార్తిని పరిష్కరించాలని కోరారు.

**హర్షించిన ప్రజలు,టీడీపీ శ్రేణులు :** గురువారం అమరావతిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలల్లో కోడుమూరు ప్రజల దాహార్తిపై ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వాని కోరడంతో ఇక్కడి ప్రజలు,టీడీపీ శ్రేణులు హర్షించారు. నెత్తిపైన ఉన్న గాజులదిన్నే ప్రాజెక్టు నుంచి ఇక్కడి ప్రజలకు తాగునీటిని ఇది వరకు ఉన్న పాలకులు అందించలేక పోయ్యారు. అంతే గాక అదే నీటిని డోన్,పత్తికొండ ప్రాంతాలకు నిర్విరామంగా నీటిని తరలించుకొని పోతున్నా దీనిపై అడిగే వారు లేక పోవడమే ఇక్కడి ప్రజలకు మంచి నీటి సమస్య శాపంగా మారిందని కూడా వారు చొప్పుకొస్తున్నారు. ఏది ఎమైన కోడుమూరు టీడీపీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితోనే నైనా ప్రజల శాస్వత మంచి నీటి పరిష్కారం కోసం మోక్షం కలిగించాలని కోరుతున్నారు.

# ఆ దారుల్లో వెళ్లారో.. ఒళ్లుగుల్లే..!

- హాల్వీ మార్గంలో ప్రయాణం నరకయాతనే..
- అభివృద్ధికి నోచుకోని హాల్వీ, కంబలదిన్నె గ్రామాల ప్రధాన రహదారి..

**కోసిగి, నవంబరు 21, ప్రభాతవార్త**
ఆ దారుల్లో వెళ్లారో..ఇక ఒళ్లుగుల్లే..నిండు గర్భిణీని ఈ దారిలో తీసుకెళ్తే ఇక ఆ గర్భిణికి ఆ ప్రయాణం నరకమే..చుక్కలు కనిపిస్తాయి.. రహదారులు అభివృద్ధికి పట్టుకొమ్మల్లా ఉండేవి.. ముఖ్యంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టులాంటి రహదారులు నేడు అధ్వాన్నం గామారాయి.. ఎక్కడ చూసినా అడుగు వేస్తే మడుగే అనేంతలా పరిస్థితి నెలకుంది.. అసలు ఎక్కడ రోడ్డు ఉందా అనే పరిస్థితి కనబడుతోంది. అధ్వాన్న రహదారులను బాగు చేయాల్సిన అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో పల్లెజనం అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకుంది..బస్సులో కంటే ద్విచక్ర వాహనాలు, ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రయాణం మరింత నరకాన్ని చూపుతోంది.. కోసిగి-హాల్విప్రధాన రహదారిలో ప్రయాణం నరకయాతనే..చిన్నపాటి వర్షం కురిసినా చెరువును తలపించేలా రహదారి మారింది.. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతల మయంగా మారి మోకాళ్లలోతు నీరు చేరడంతో ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు, గ్రామీణ ప్రాంతప్రజలు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తూనన్నారు.. తారురోడ్డుగా ఉన్న ఈ రహదారి కాలక్రమేణ మట్టిరోడ్డుగా మారిపోయింది..అడగడుగున భారీ గుంతలు ఏర్పడి కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేకుండా పోయింది.. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై ఏర్పడినగుంతల్లో భారీగా వర్షపు నీరు చేరుతుండడంతో వాహనదారులు ఆ గుంతలను గుర్తించలేక ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. అధ్వాన్నంగా మారిన రహదారిని



బాగుచేయాలని పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు.. అత్యవసర సమయాల్లో ఎవరికైనా ఆసుపత్రులకు తీసుకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నామనిఆవేధన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ రోడ్డులను బాగుచేయాలని కోరుతున్నారు..